బడిబయట ఎందరు..?

- బడీడు పిల్లలపై విద్యాశాఖ ముమ్మర సర్వే
- జనవరి చివరి వరకు వివరాల సేకరణ

హుజూరాబాద్: విద్యాహక్కు చట్టం ప్రకారం బడీడు పిల్లలు చదువుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు అమలుచేస్తోంది. ఉచితంగా పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, ఏకరూప దుస్తులు అందిస్తున్నా కొన్ని పరిస్థితుల కారణంగా కొందరు పిల్లలు స్కూళ్లకు వెళ్లకుండా ఇళ్లవద్దే ఉంటున్నారు. మరికొందరు బడి మానేసి ఇతర పనులు చేస్తున్నారు. ప్రాథమిక విద్య పూర్తిచేసిన అనేక మంది ఉన్నత చ దువులకు దూరంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఏటా సమగ్రశిక్ష ఆధ్వర్యంలో బడి బయట పిల్లల వివరాలను సేకరించి వారికి అనేక మార్గాల ద్వారా విద్యనందిస్తోంది. పిల్లలు ఎక్కడ ఉంటే అక్కడే విద్యనభ్యసించేలా విద్యాశాఖ ప్రణాళికలు చేపట్టింది. అందుకు అనుగుణంగా విద్యాశాఖ అధికారులు బడి బయట పిల్లల వివరాల సేకరణకు శ్రీకారం చుట్టారు.

నెలాఖరు వరకు వివరాల సేకరణ

సంక్రాంతికి ముందే బడిబయట పిల్లలసర్వే జరగాల్సింది. అయితే సమగ్ర శిక్ష సిబ్బంది సమ్మెబాట పట్టడంతో పిల్లల వివరాల సేకరణబ పోర్టల్‌లో నమోదుకాలేదు. సమ్మెను విరమణతో జిల్లా విద్యాశాఖ సర్వే చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో సిబ్బంది సంక్రాంతి సెలవుల తర్వావాత బడీడు పిల్లల వివరాల కోసం సర్వే ప్రారంభించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటి వరకు 56 మంది పిల్లలను పాఠశాలల్లో చేర్పించారు. ఆరేళ్ల నుంచి 14 ఏళ్లలోపు పిల్లలతోపాటు అర్ధంతరంగా బడి మానేసిన 15 నుంచి 19 ఏళ్లలోపు వారిని గుర్తిస్తున్నారు. సీఆర్పీలు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు. ఇటుక బట్టీలు, కోళ్ల ఫారాలు తదితర ప్రాంతాలకు వలస వచ్చిన వారి పిల్లల వివరాలు సేకరిస్తున్నారు. బడి మానేయడానికి గల కారణాలను తెలుసుకుంటూ చదువు ప్రాధాన్యత, ప్రయోజనాలను తల్లిదండ్రులకు వివరిస్తున్నారు. గడువు ముగిసిన తర్వాత కూడా అవగాహన కల్పిస్తామని విద్యాశాఖాధికారులు పేర్కొంటున్నారు.

పిల్లల వివరాలను ప్రభుత్వం రూపొందించిన ప్రబంధ పోర్టల్లో నమోదు చేస్తున్నారు. ఈనెల 30 వరకు సీఆర్పీలు సర్వే వివరాలను ఎంఈవోలకు అందించాలి. బడీడు పిల్లలను గుర్తించిన అనంతరం వారి వయస్సు తరగతిలో చేర్పించటానికి విద్యాశాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోంది. 6 నుంచి 14 సంవత్సరాలలోపు 10 మంది ఒకేచోట ఉంటే. వారికి ప్రత్యేక శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. 15 ఏళ్ల నుంచి 19 సంవత్సరాల వారిని ఓపెన్ స్కూల్ విధానంలో పదో తరగతి, ఇంటర్‌లో చేర్పించనున్నారు.


హుజూరాబాద్ పట్టణ శివారులో బడి బయట పిల్లల సర్వే చేస్తున్న సీఆర్‌పీలు

ముమ్మరంగా సర్వే



బడి బయట పిల్లలపై ముమ్మరంగా సర్వే చేపడుతున్నాం. వలస కూలీలకు చదువు విలువను తెలియజేస్తున్నాం. పిల్లలను వయస్సుకు తగిన తరగతుల్లో చేర్పించేలా చర్యలు తీసుకుంటూ వివరాలను ఎప్పటికప్పుడు ప్రబంధ పోర్టల్‌లో నమోదు చేస్తున్నాం.

– గుండా రాజిరెడ్డి, సీఆర్‌పీ, హుజూరాబాద్

బడికి పంపిస్తున్నాం



కూలీ పని కోసం ఇతర రాష్ట్రాల నుంచి ఇటుక బట్టీల్లో పనికోసం వచ్చిన వారి పిల్లలను బడికి పంపిస్తున్నాం. బడీడు పిల్లలను పనిలో పెట్టుకోవడం లేదు. సమీప పాఠశాలలకు పిల్లలను పంపించాలని తల్లిదండ్రులకు చెబుతున్నాం.

– వెంకటేశ్వరరావు, ఇటుకబట్టీ యాజమాని, హుజూరాబాద్.

పకడ్బందీగా సర్వే



బడిబయట పిల్లల సర్వేను పకడ్బందీగా చేపడుతున్నాం. స ర్వే వివరాలను ఎప్పటికపుడు పోర్టల్‌లో నమోదు చేస్తున్నాం. సర్వేలో గుర్తించిన విద్యార్థులను వచ్చే విద్యా సంవత్సరంలో వయస్సుకు తగిన తరగుతుల్లో చేర్పించటానికి సన్నాహాలు చేస్తున్నాం.

– శ్రీనివాస్, ఎంఈవో, హుజూరాబాద్.

వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

హుజూరాబాద్: వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా ఉపవ్యవసాయ డైరెక్టర్ ఛత్రునాయక్ రైతులకు సూచించారు. మున్సిపల్ పరిధి ఇప్పలనర్సింగాపూర్‌లో మంగళవారం పంటలను పరిశీలించి రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు. వ్యవసాయ అధికారులు సూచించిన మందులు పిచికారీ చేయాలన్నారు. వెంట హుజూరాబాద్ ఏడీఏ సునీత, వ్యవసాయ అధికారులు భూమిరెడ్డి, ఖాదర్ అలీ, వ్యవసాయ విస్తరణ అధికారులు సతీశ్ రెడ్డి, నిఖిల్, రైతులున్నారు.


పంటను పరిశీలిస్తున్న డీడీఏ ఛత్రునాయక్

దరఖాస్తుల ఆహ్వానం

హుజూరాబాద్: రైతు భరోసాకు 2025 జనవరికి ముందు పట్టా పొందిన రైతులు ఏఈవోలకు ఈ నెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఏడీఏ సునీత మంగళవారం తెలిపారు.

ఉత్తమ డ్రైవర్లకు ప్రశంస పత్రాలు

హుజూరాబాద్: రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా ఆర్టీసీ కార్యాలయంలో ప్రమాదరహిత డ్రైవింగ్ చేసిన హుజూరాబాద్ డిపో డ్రైవర్లు సీహెచ్ ఆగయ్య, జి. శ్రీనివాస్, ఈఆర్ రావు, పీఎస్‌రావు జిల్లా ఉన్నతాధికారుల నుంచి అవార్డులతో పాటు ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

విద్యార్థులు నైపుణ్యాలు మెరుగుపరుచుకోవాలి


ప్రొఫెసర్లను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్, తదితరులు

హుజూరాబాద్: ఆధునిక సాంకేతిక విజ్ఞానం మానవ జీవితంతో అనుసంధానమై ఉందని ఉస్మానియా యూనివర్సిటీ మెకానికల్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎల్ శివరామకృష్ణ అన్నారు. మంగళవారం కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన అటల్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ రెండో రోజు శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారు. రోల్ ఆఫ్ ఇండస్ట్రీ 4.0 ఫర్ సస్టయినేబుల్ డెవలప్మెంట్ అంశం మీద విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. మార్పులకు అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యాలు మెరుగుపరుచుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఈశ్వరయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు, అధ్యాపకులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకోవాలన్నారు. అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ. కొమురయ్య ఫైబర్ కాంపోజిట్ అనే అంశంపై శిక్షణ ఇచ్చారు. డీన్ డాక్టర్ ఎంవీ సతీష్‌కుమార్, సమన్వయకర్త డాక్టర్ జి.మల్లయ్య, సహసమన్వయకర్త డాక్టర్ ఎస్. రాజేంద్రప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

దిష్టిబొమ్మ దహనం


దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

జమ్మికుంట : పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మను మంగళవారం దహనం చేశారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ మాట్లాడుతూ..దివంగత ప్రధాని ఇందిరాగాంధీపె వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు పద్మశ్రీ అవార్డు ఇవ్వమని అవహేలన చేయడం తగదన్నారు. నాయకులు ప్రవీణ్, ప్రశాంత్, సంపత్‌రెడ్డి, అభిలాష్, బిజిగిరి శ్రీకాంత్, అజయ్, వెంకటేష్, గణేష్, జావిద్, రాజ్ కుమార్ అష్రఫ్, శివ, రాకేశ్ పాల్గొన్నారు.

తిమ్మాపూర్: బండి సంజయ్ వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ మానకొండూరు నియోజకవర్గం అసెంబ్లీ ఉపాధ్యక్షుడు ఎల్కపెల్లి సిద్ధార్థ ఆధ్వర్యంలో నుస్తులాపూర్ చౌరస్తాలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వాసు, బోయిని కృష్ణబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీకాంత్, అసెంబ్లీ అధ్యక్షుడు అట్ల అనిల్, తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు కర్ర మణికంఠ, ఉపాధ్యక్షుడు అనిల్, సతీశ్ పాల్గొన్నారు.

ఇళ్ల సమస్య పరిష్కరించాలి

హుజూరాబాద్: ఇళ్ల సమస్యను పరిష్కరించలంటూ పట్టణంలోని జర్నలిస్టులు చేపట్టిన నిరసన మంగళవారం కొనసాగింది. హుజూరాబాద్ ప్రెస్‌క్లబ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ ప్రభుత్వ ఆసుపత్రి మీదుగా అంబేడ్కర్ చౌరస్తా వద్దకు చేరుకుంది. మా ఇల్లు మాకు కావాలంటూ జర్నలిస్టులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి ప్రజాసంఘాల నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టులకు గత ప్రభుత్వం కేటాయించిన స్థలంలో కట్టుకున్న ఇళ్లను వారికే కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఎందుకు కాలయాపన చేస్తుందని ప్రశ్నించారు. ప్రెస్‌క్లబ్ కన్వీనర్ గడ్డం ధర్మారెడ్డి, కో కన్వీనర్ కాయిత రాములు, నిమ్మటూరి సాయి కృష్ణ, టీయుడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు నంబి భరణికుమార్, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ అధ్యక్షుడు మక్బుద్, జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అత్యాచారయత్నం కేసు

జమ్మికుంట: మహిళపై అత్యాచారయత్నానికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేశామని టౌన్ సీఐ వరంగంటి రవి మంగళవారం తెలిపారు. మండలంలోని నాగంపేట గ్రామానికి చెందిన మానసిక వికలాంగురాలిపై అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి సోమవారం రాత్రి అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. బాధితురాలి భర్త ఫిర్యాదుతో కేసు నమోదు చేశామన్నారు.

వేధింపులకు పాల్పడిన వ్యక్తిపై..

జమ్మికుంట: మహిళపై వేధింపులకు పాల్పడిన వ్యక్తిపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ వరంగంటి రవి తెలిపారు. మండలంలోని బిజిగిరిషరీఫ్ గ్రామానికి చెందిన వితంతువును అదే గ్రామానికి చెందిన సమీర్ అనే వ్యక్తి పెళ్లి చేసుకుంటానని ఇబ్బందులకు గురిచేస్తుండటంతో బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేశామన్నారు.

మృతురాలి గుర్తింపు

గంగాధర: మండలంలోని కొండన్నపల్లి గ్రామ శివారులో కరీంనగర్ –జగిత్యాల ప్రధాన రహదారి పక్కన గుర్తుతెలియని మహిళ మృతదేహం కలకలం రేపిన విషయం తెలిసిందే. మృతురాలు మంచిర్యాలకు చెందిన మమతగా మంగళవారం పోలీసులు గుర్తించారు. కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చినట్లు ఎస్‌ఐ నరేందర్‌రెడ్డి తెలిపారు.

జీపీ భవనం నిర్మాణంపై ఫిర్యాదు

శంకరపట్నం: మండలంలోని గొల్లపల్లి చెరువు శిఖంలో జీపీ భవనం నిర్మాణం చేస్తున్నారని గ్రామానికి చెందిన కాసు రాజ్‌కుమార్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. గత ప్రభుత్వం నర్సరీ ఏర్పాటు చేసిందని, జీపీ భవనంతో నర్సరీ కోల్పోవాల్సి వస్తుందని, చెరువు శిఖం భూమిలో జీపీ భవనం కోసం ఈ నెల 11న ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారని, నిర్మాణ పనులు నిలిపివేయాలని ఫిర్యాదులో కోరారు.

క్లుప్తంగా

ఒడిశా బృందం పర్యటన


మాట్లాడుతున్న సీఈవో కళ్లెం తిరుపతిరెడ్డి

చొప్పదండి: పట్టణంలోని ప్రాథమిక సహకార సంఘాన్ని ఒడిశాకు చెందిన అధికారుల బృందం మంగళవారం సందర్శించింది. జాతీయ ఉత్తమ సహకార సంఘంగా అవార్డు అందుకున్న సంఘం పనితీరును పరిశీలించేందుకు ఆ రాష్ట్ర సహకార సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, పాలకవర్గ సభ్యులు తరలివచ్చారు. సుమారు 35 మంది నేషనల్ రూరల్ డెవలప్‌మెంట్ సంస్థ తరుపున సందర్శించారు. సంఘం పనితీరు, ప్రోత్సాహకాలను సొసైటీ చైర్మన్ మల్లారెడ్డి, సీఈవోతిరుపతిరెడ్డి వివరించారు. కార్యక్రమంలో సీటీఐ ఫ్యాకల్టీ విజయ్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణ గ్రామసభలు


గోడు వెల్లబోసుకుంటున్న భూనిర్వాసితులు

చిగురుమామిడి: గౌరవెల్లి ప్రాజెక్టు కాలువ తవ్వకాల్లో భూములు కోల్పోతున్న రైతులు సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే తగిన న్యాయం జరుగుతుందని కరీంనగర్ జిల్లా భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్‌ప్రకాశ్ అన్నారు. మంగళవారం మండలంలోని ఇందుర్తి, చిగురుమామిడి, బొమ్మనపల్లి, ఉల్లంపల్లి గ్రామాల్లో భూనిర్వాసితుల గ్రామసభలు వేర్వేరుగా నిర్వహించారు. పలువురు రైతులు సరైన ధర నిర్ణయించిన తర్వాతనే తవ్వకం పనులు చేపట్టాలని కోరారు. పలువురు పంటలు, తోటలు కాల్వ నిర్మాణంలో కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్వాసితులకు తగిన న్యాయం చేస్తామన్నారు. తహసీల్దార్ ఎం రమేశ్, భూసేకరణ డిప్యూటీ తహసీల్దార్ నిఖిలారెడ్డి, ఆర్ఐ అరుణ్‌కుమార్, ఇరిగేషన్ ఏఈ పలువురు పాల్గొన్నారు.

క్రీడా పోటీలు ప్రారంభం


ఖోఖో ఆడుతున్న విద్యార్థులు

చొప్పదండి: ఏబీవీపీ పట్టణశాఖ ఆధ్వర్యంలో పట్టణంలో మంగళవారం ఖేల్ ఉత్సవ్ పోటీలు ప్రారంభమయ్యాయి. మహనీయుల జయంతిని పురస్కరించుకొని దేశ వ్యాప్తంగా నిర్వహించే ఉత్సవాలలో భాగంగా క్రీడా పోటీలను ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఏబీవీపీ ప్రాంత సంఘటన మంత్రి తోట లవన్‌కుమార్ మాట్లాడుతూ.. యువతను మానసిక, శారీరకంగా ధృడపరిచేందుకు మైదానాలకు తరలించడమే ఖేల్ ఉత్సవ్ ఉద్దేశమన్నారు. మొబైల్ ఫోన్లతో యువత ఒంటరిగా మారుతున్నారని, వివేకానంద, సుభాష్ చంద్రబోస్ వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొనేందుకు ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో అజయ్, పూసల విష్ణు, భీమనాతిని వరుణ్, పిట్టల శ్రీనివాస్, రాజు, అజయ్, వెంకటేశ్, కుమార్, చింటు, సిద్ధార్థ, ప్రశాంత్, నిఖిల్, సంజయ్, మహేశ్, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం



పరీక్షలు చేస్తున్న డాక్టర్ చందన, సిబ్బంది

జమ్మికుంట: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాలికల వసతి గృహంలో వావిలా పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థినులకు వైద్య పరీక్షలు చేసి సాధారణ ఆరోగ్య సమస్యలకు మందులు పంపిణీ చేశారు. అనంతరం క్షయ వ్యాధి, వ్యక్తిగత, పరిసరాల శుభ్రత, సీజనల్ వ్యాధులు, డ్రై డేపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ చందన, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సౌందర్య, సూపర్‌వైజర్లు రత్నకుమారి, అరుణ, ఆరోగ్యశాఖ సిబ్బంది సాజిదా, రామకృష్ణ, నరేందర్, ఆశా పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన



జమ్మికుంట: అచ్చంపేట మార్కెట్‌లో జరిగిన సంఘటనను నిరసిస్తూ జమ్మికుంట వ్యవసాయ పత్తి మార్కెట్ కార్యాలయం ఎదుట కార్యదర్శి మల్లేశం, సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో మంగళవారం నిరసన తెలిపారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రేడ్ –2 కార్యదర్శి రాజా, సిబ్బంది పాల్గొన్నారు.

'కల్వల'కు రైతుల మరమ్మతు



వీణవంక: కల్వల ప్రాజెక్టు రెండేళ్ల క్రితం వర్షాలకు తెగిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయడంతో కల్వల ప్రాజెక్టులోకి చేరింది. వచ్చిన నీరు వచ్చినట్టే దిగువకు వెళ్తుండటంతో ఇటీవల రైతులు ట్రాక్టర్లు, జేసీబీలతో తాత్కాలిక కట్ట పోశారు. ఎగువ నుంచి నీరు ఎక్కువగా వస్తుండటంతో కట్ట తెగిపోయే ప్రమాదం నెలకొంది. దీంతో మల్లన్నపల్లి, కల్వల గ్రామాల రైతులు మంగళవారం 200 సంచుల్లో ఇసుక నింపి కట్ట తెగిపోకుండా అడ్డుగా వేశారు. అయినా నీటి లీకేజీతో కట్ట తెగిపోతే నీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉందని రైతులు సమ్మయ్య, మల్లేశ్, రాజయ్య, బొబ్బల కురణాకర్‌రెడ్డి, అంజి, రాజేశ్ తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి శాశ్వత మరమ్మతు చేయాలని రైతులు కోరుతున్నారు.

విద్యార్థినులు కష్టపడి చదవాలి

చిగురుమామిడి: విద్యార్థినులు కష్టపడి చదివితేనే అనుకున్న లక్ష్యం సాధిస్తారని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ జనార్దన్‌రావు అన్నారు. చిగురుమామిడి కేజీబీవీని మంగళవారం తనిఖీ చేశారు. పాఠశాలలో పదిరోజులుగా నిర్వహిస్తున్న వాయిస్ ఫర్ గర్ల్స్ కార్యక్రమం పరిశీలించారు. విద్యార్థినులు భావవ్యక్తీకరణతో పాటు భాషా నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థినుల లక్ష్యసాధనకు ఉపాధ్యాయుల కృషి ఎంతో ముఖ్యమని ప్రతిరోజు హాజరుశాతం తగ్గకుండా చూసుకోవాలని మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. ఎంఈవో పావని, ప్రత్యేకాధికారి సుజాత, సీఆర్‌టీలు, సీఆర్పీ బెజ్జంకి ఆంజనేయులు, ఉపాధ్యాయులున్నారు.

సైదాపూర్: ఆకునూర్ కేజీబీవీని జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు సందర్శించారు. వాయిస్ ఫర్ గరల్స్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాల పరిసరాలు, విద్యార్థుల చదువు తీరును డీఈవో పరిశీలించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల సిబ్బంది ఉన్నారు.


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈవో

ఆడపిల్లల రక్షణ అందరి బాధ్యత

హుజూరాబాద్: ఆడపిల్లల రక్షణ అందరూ బాధ్యతగా తీసుకోవాలనీ డార్కస్ స్వచ్ఛంద సంస్థ సెక్రటరీ ఏలేటి సుధాకర్ అన్నారు. మండలంలోని శాలపల్లి–ఇందిరానగర్ గ్రామంలోని తెలంగాణ బాలికల మైనారిటీ గురుకుల పాఠశాలలో మంగళవారం బాలికలపై అత్యాచారం, అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్యవివాహాలు చేయడం, ఆడపిల్ల అని తెలియగానే భ్రూణ హత్యలు చేయడం తగదన్నారు. అనంతరం సురక్షిత గ్రామజ్యోతి పుస్తకం విద్యార్థులందరికీ ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు. ఓదెలు,. జంపయ్య, అనిత, రాజశ్రీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


కరపత్రం అందజేస్తున్న పోలీసులు, నిర్వాహకులు

సంక్షిప్త వార్తలు

● **సామాజిక దృక్పథం అలవర్చుకోవాలి**

చొప్పదండి: విద్యార్థులు చదువుతోపాటు సామాజిక దృక్పథం అలవర్చుకోవాలని ఎస్‌ఆర్‌ఐ, సదిశ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ముచ్చర్ల గోవర్ధన్ అన్నారు. పట్టణంలోని సాంఘిక, సంక్షేమ గురుకుల విద్యాలయంలో ప్రిన్సిపాల్ స్వాతి అధ్యక్షతన విద్యార్థులు– సామాజిక సేవా దృక్పథం అనే అంశంపై మంగళవారం జరిగిన అవగాహన సమావేశంలో మాట్లాడారు. ప్రతి విద్యార్థి ప్రణాళికతో చదువుతేఉ ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని పేర్కొన్నారు.

● **ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి**

జమ్మికుంట: పట్టాణానికి చెందిన సామాజిక కార్యకర్త సాబీర్ అలీపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి (కేవీపీఎస్) జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేశ్ డిమాండ్ చేశారు. పట్టణంలో మంగళవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. దళిత, గిరిజనులకు రక్షణగా ఉన్న చట్టాన్ని సామాజిక కార్యకర్త ముసుగులో సాబీర్ అలీ లాంటి వ్యక్తులు దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు.

● **ఫంక్షన్ హాల్‌కు టెండర్**

సైదాపూర్: వెన్కెపల్లి వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన ఫంక్షన్ హాలుకు మంగళవారం టెండర్ నిర్వహించారు. రాయికల్ తండాకు చెందిన బర్మావత్ యాదగిరికి టెండర్ దక్కించుకున్నాడు. ఫంక్షన్ హాలు నిర్మాణం పూర్తి కాకముందే టెండర్ వేయడమేంటని పలువురు విస్మయం వ్యక్తం చేశారు.

● **డీటీఎఫ్ వీణవంక కార్యవర్గం**

వీణవంక: డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డీటీఎఫ్) వీణవంక మండల కమిటీని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎల్బాక పాఠశాల ఉపాధ్యాయుడు కనకం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా చిట్టి వెంకటనరసింహారెడ్డి, ఉపాధ్యక్షులుగా లింగయ్య, గంటల మాధవి, వెంకటేశ్వర్‌రావు, కార్యదర్శులుగా పలువరు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని జిల్లా అధ్యక్షుడు ఆవాల నరహరి తెలిపారు.

● **డీటీఎఫ్ సమావేశం**

హుజూరాబాద్: పట్టణంలోని జిల్లా పరిషత్తు బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం డీటీఎఫ్ మండల శాఖ సమావేశం జరిగింది. అనంతరం డీటీఎఫ్ హుజూరాబాద్ మండలశాఖను ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా బండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా టీ. విజయ, ఎం రాజేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా బేతి తిరుపతిరెడ్డి, కార్యదర్శులుగా పలువురు ఎన్నికయ్యారు.

● **గద్దర్‌పై వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి**

హుజూరాబాద్: గద్దర్‌పై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ అట్రాసిటి రాష్ట్ర ఇన్‌చార్జి తిప్పారపు సంపత్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన గద్దర్‌కు పద్మశ్రీ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేస్తే కేంద్ర మంత్రి బండి సంజయ్ అవార్డులపై అభ్యంతరం చెప్పడం సరికాదన్నారు. గద్దర్‌పై చేసిన వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో కేంద్ర మంత్రి ఇంటి ఎదుట డప్పులు కొడుతూ నిరసన తెలియజేస్తామన్నారు.

● **గ్రామసభలతో ప్రజల మధ్య చిచ్చు**

వీణవంక: ప్రజాపాలన గ్రామసభల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మధ్య చిచ్చు పెడుతోందని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి అప్పని హరీశ్ వర్మ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం మాట్లాడారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని, సంక్షేమ పథకాల అమల్లో అర్హులకు అన్యాయం చేస్తే సహించమని అన్నారు.

● **సన్మానం**

గంగాధర: రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో రాణించి రెండో స్థానం సాధించిన గంగాధర జట్టును మంగళవారం గంగాధర మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మున్నూరుకాపు జర్నలిస్టుల ఫోరం, పటేల్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో గంగాధర జట్టు రెండోస్థానాన్ని సాధించింది. కాగా జట్టు సభ్యులను శాలువాలతో సన్మానించి భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు.

● **బ్యాంకు ఆఫీసర్‌కు..**

మానకొండూర్: మండలంలోని ఈదులగట్టెపల్లి గ్రామానికి చెందిన తీర్థాల రాజ్‌కుమార్ ఆల్ ఇండియా యూనియన్ బ్యాంకు ఆఫీసర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడిగా నియమితులై మొదటి సారిగా ఊరికి వచ్చిన సందర్భంగా గ్రామస్తులు మంగళవారం ఘనంగా సత్కరించారు. వ్యవసాయ కుటుంబంలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగి ఆల్ ఇండియా యూనియన్ బ్యాంకు ఆఫీసర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు గా నియమితుడై గ్రామానికి వన్నె తెచ్చిన రాజ్ కుమార్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని పలువురు అభిప్రాయ పడ్డారు.

● **మున్సిపల్ చైర్మన్‌కు..**

జమ్మికుంట : జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావును వార్డులోని ప్రజలు మంగళవారం శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ పరిధి వార్డుల్లో అభివృద్ధి, సేవలు అందించారని కొనియాడారు.

● **బీజేపీ మండల అధ్యక్షుడికి..**

శంకరపట్నం: బీజేపీ శంకరపట్నం మండల అధ్యక్షుడిగా రెండోసారి ఎంపికైన ఏనుగుల అనిల్‌ను దళిత సంఘం నాయకులు మంగళవారం సన్మానించారు. దాసారపు భద్రయ్య, బొజ్జ రవి, మహేశ్, రాజేందర్,సారయ్య, తిరుపతి పాల్గొన్నారు.

● **క్షీరాభిషేకం**

శంకరపట్నం: నాలుగు పథకాలను అమలు చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు.పద్మ అవార్డుల ఎంపికలో రాష్ట్ర ప్రభుత్వం పంపిన పేర్లపై కేంద్రహోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ గద్దర్‌పై చేసిన వాఖ్యలను మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ ఖండించారు.

● **బీజేపీ బూత్ కమిటీ**

ఇల్లందకుంట: మండలంలోని టేకుర్తి గ్రామంలో బీజేపీ ఇల్లందకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి వెంకటరమణరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీనివాస్, కార్యదర్శిగా కన్నూరి, వాట్సాప్ మెంబర్‌గా రాజేందర్, మన్‌కీబాత్ మెంబర్‌గా రమేశ్, బీఎల్‌వోగా మొగిలి, కమిటీ సభ్యులుగా జితేందర్, ఐలయ్య, సతీశ్, బోగం అరుణ్, నూనె రాజు, మోటపోతుల స్వరూప ఎన్నికయ్యారు.

తారురోడ్డు పనులు ప్రారంభం



సాక్షి స్పందన

శంకరపట్నం: మండలంలోని కన్నాపూర్ రోడ్డుపై తారుపనులు చేపట్టారు. దుమ్ముతో అవస్థలు అనే కథనం ఈ నెల19న 'సాక్షి'లో ప్రచురితం కావడంతో ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించారు. కేశవపట్నం పోలీస్‌స్టేషన్ సమీపం నుంచి కన్నాపూర్ రోడ్డుపై దుమ్ము లేవకుండా మంగళవారం తారు లేయర్ పనులు చేపట్టడంతో వాహనదారులు 'సాక్షి'కి కృతజ్ఞతలు చెప్పారు.